మెయిన్

టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

www.tmedia.net.in

రజతోత్సవాలు - 2025 టీ మీడియా డిజిటల్ సామాజికం.. ప్రజల పక్షం... MEDIA ANNIVERSARY Celebration

సంపుటి : 8
సంచిక : 87
పేజీలు : 3

గురువారం 16.10.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

ఈ మంత్రులకు....

ఏమైంది..?

రోజుకో పంచాయితీతో రచ్చరచ్చ! పెరుగుతున్న అగాధం

టీ మీడియా ,అక్టోబర్ 15 ,హైదరాబాద్ బ్యూరో : రాష్ట్రంలో కొందరు మంత్రుల మధ్య వైరం రోజు రోజుకీ పెరుగుతోంది. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పాలనాపరంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు గాడిన పెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ముందుకు వెళ్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీల విమర్శలను ప్రజలు పెద్దగా పట్టించుకోకపోవడం క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా ముందుకు వెళ్తుండటంతో ఎలాంటి సమస్యలు తలెత్తలేదు. దీంతో వారం, పది రోజుల కిందట వరకు కాంగ్రెస పార్టీకి ఎనలేని సానుకూలత ఉండేది. కానీ చాలా కాలంగా మంత్రుల మధ్య నివురుగప్పిన నిప్పులా ఉన్న విభేదాలు ఒక్కటొక్కటిగా బయటపడుతున్నాయి.మంత్రుల మధ్య విభేదాలు : ఇటీవల జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా జరిగిన ఓ సమావేశంలో పొన్నం ప్రభాకర్ తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ బాహాటంగానే విమర్శలు చేశారు. ఇరు సామాజిక వర్గాలు జోక్యం పెరిగింది. పరిస్థితులు చేయిదాటి పోతున్నట్లు గమనించిన సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే వారిద్దరితో మాట్లాడి ఆ సమస్యకు తెరదించాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు సూచించారు.అప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ తాను అడ్లూరి లక్ష్మణ్‌పై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని వివరణ ఇచ్చారు. అయినా అడ్లూరి లక్ష్మణ్ శాంతించలేదు చివరకు పీసీసీ అధ్యక్షుడు వారిద్దరిని తన ఇంటికి పిలిపించి రాజీ చేశారు. పొన్నం ప్రభాకర్ చేత మంత్రి అడ్లూరికి మహేష్ కుమార్ గౌడ్ క్షమాపణలు చెప్పించారు. క్షమాపణలు చెప్పినప్పటికీ ఇప్పటికీ తాను అడ్లూరిని పల్లెత్తు మాట అనకపోయినా మీడియాలో వచ్చిన కథనాలు ఆధారంగా క్షమాపణలు చెప్పాల్సి వచ్చిందని మనోవేదనతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నట్లు తెలుస్తోంది.

అడ్లూరి, వివేక్‌ల మధ్య విభేదాలు

ఇదిలా ఉండగా మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వివేక్ వెంకటస్వామిల మధ్య కూడా అంతర్గతంగా ఉన్న విభేదాలు బట్టబయలయ్యాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ తనపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మంత్రి వివేక్ పై కూడా విమర్శలు చేశారు. తాను పక్కన కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతారని అడ్లూరి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపాయి. ఇందుకు స్పందించిన వివేక్ తాను ఆలాంటి వ్యక్తిని కానని లక్ష్మణ్‌కుమార్ గ్రహించాలని పేర్కొంటూ అడ్లూరికి తన కుటుంబం రాజకీయంగా ఏ విధంగా దోహదం చేసిందో చెప్పుకొచ్చారు.

కలిసి పని చేయలేని పరిస్థితి

మంత్రి పదవిపై తనకు వ్యామోహం లేదని సేవ చేయడమే లక్ష్యమని వివేక్ స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన అడ్లూరి లక్ష్మణ్ తనపై వివేక్ ఎందుకు ఇలా మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేసి ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఇద్దరు ఇంతటితో మిన్నకుండినా వారిద్దరు కలిసికట్టుగా పని చేయలేని పరిస్థితి ఉంది. అంతేకాదు అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి పొన్నం ప్రభాకర్ పని చేయలేని దుస్థితి నెలకొంది. ఈ పరిస్థితులతోనే అటు పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇటు సీఎం రేవంత్ రెడ్డి ఇరకాటన పడి ఏ విధంగా విభేదాలు తొలిగించాలన్న ఆలోచనలతో ఉక్కిరిబిక్కిరి అవుతన్నట్లు సమాచారం.మంత్రులు పొన్నం, అడ్లూరి, వివేక్‌ల అంశమే తలనొప్పిగా మారిన వేళ కాంగ్రెస్‌కు మరో చిక్కువచ్చి పడింది. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి మంత్రిగా ఉంటున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఏకంగా పీసీసీ క్రమ శిక్షణ కమిటీకే ఫిర్యాదులు అందాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలకు, కొండా దంపతుల మధ్య తలెత్తిన విభేదాలు ఇప్పటికీ సర్దుమణగలేదు. ఎవరిపాటికి వారు పనులు చేసుకుంటూ ఒకరి విషయాల్లో మరొకరు జోక్యం చేసుకోకుండా ముందుకు వెళ్తున్నారు.

దేవాదాయ శాఖ పాలనలో జోక్యం

ఇదే సమయంలో మేడారం అభివృద్ధి పనులు టెండర్ల విషయంలో రూ.71 కోట్లు విలువైన కాంట్రాక్ట్ పనులను శ్రీనివాస రెడ్డి తన అనుచరులకు ఇప్పించుకున్నారని దేవాదాయ శాఖ పాలనలో జోక్యం చేసుకుంటున్నారంటూ ఏకంగా మల్లిఖార్జున ఖర్గేకి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులను తాను పట్టించుకోనని తనకు రూ.71 కోట్లువిలువైన పనుల్లో కక్కుర్తి పడాల్సిన అవసరం లేదని పొంగులేటి తెగేసి చెప్పారు. ఆ తర్వాత రెండు రోజుల కిందట జరిగిన మేడారం అభివృద్ధి పనుల సమీక్షకు మంత్రి కొండా సురేఖ హైదరాబాద్‌లో ఉండి కూడా వెళ్లలేదు. కానీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది.

సుమంత్‌ను శాశ్వతంగా తొలగింపు

కొండా సురేఖకు తప్పుడు సలహాలు ఇస్తూ లేనిపోని అపోహలను కల్పిస్తున్నారంటూ ఓఎస్‌డీ సుమంత్‌ను విధుల నుంచి తప్పించాలని సీఎం రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. దీంతో ఒప్పంద విధానంలో పని చేస్తున్న సుమంత్‌ను పాలనాపరమైన అంశాలను చూపిస్తూ అతనిని విధుల నుంచి శాశ్వతంగా తొలిగిస్తున్నట్లు కాలుష్య నియంత్రణ అధికారి ఉత్తర్వులు ఇచ్చారు. ఈ చర్య ఇద్దరి మంత్రుల మధ్య ఉన్న అగాధాన్ని మరింత పెంచేట్లు ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ఎస్‌డీని శాశ్వతంగా తొలగించడంతో : పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినే పట్టుబట్టి సుమంత్‌ను తొలిగించారన్న ప్రచారం జోరుగా అందుకుంది. మరోవైపు తనకు చెప్పకుండానే తన వద్ద ఉన్న ఓఎస్‌డీని శాశ్వతంగా తొలగించడంతో మంత్రి కొండా సురేఖ కినుకు వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితోపాటు పలువురు ఎమ్మెల్యేలు ఇష్టారీతిన మాట్లాడుతూ పార్టీకి నష్టం కలిగించేట్లు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇప్పటికైనా అటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు జోక్యం చేసుకుని మంత్రుల మధ్య తలెత్తిన సమస్యలను పరిష్కరించాల్సి ఉందన్న అభిప్రాయం కాంగ్రెస్ శ్రేణుల్లో వినిపిస్తోంది.

ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

- కూటమి నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు

టీ మీడియా ,అక్టోబర్ 15, అమరావతి బ్యూరో : ప్రధాని నరేంద్ర మోదీ రేపటి శ్రీశైలం, కర్నూలు పర్యటనను కలిసి విజయవంతం చేయాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటనపై మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని సీఎం తెలిపారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరుతోందని చెప్పారు.ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు దిల్లీలో మంగళవారం ఆ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తు చేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందని, గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారని ప్రశంసించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారని తెలిపారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని, దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పెట్టుబడి అని చెప్పారు.



ఆ తప్పులు సరి చేయడానికే చాలా సమయం

విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు ధ్వజమెత్తారు. పాలనాపరంగా అనేక తప్పులు చేశారని వాటిని సరిచేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామని, రేపు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందని వెల్లడించారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల రోజులుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.

రాష్ట్రంలో సంపద సృష్టి జరుగుతుంది

రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని, సీమ జిల్లాలు ఉద్యానవన పంటలకు కేంద్రంగా మారాయని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతుందన్నారు. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని స్పష్టం చేశారు. తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా మనం అంతా పని చేయాలని పిలుపు నిచ్చారు.

బ్యాంకులో బంగారం విడిపిస్తాం, మార్కెట్ రేటుతో రుణాలు ఇస్తాం

- సరికొత్త దందా

టీ మీడియా ,అక్టోబర్ 15, హైదరాబాద్ : అత్యవసర సమయాల్లో అప్పులు చేయడం తప్పనిసరి. అయితే బయట వడ్డీ వ్యాపారస్తులు చాలా సులభంగా అధిక వడ్డీతో రుణాలు ఇచ్చి వారి అవసరాలను సొమ్ముచేసుకుంటారు. అదే బ్యాంకులు వద్ద అప్పులు చేయాలంటే వడ్డీ తక్కువగానే ఉన్నప్పటికీ రుణం పొందటం కొంత కష్టమే కాగా బంగారం తాకట్టు పెడతామంటే చాలా సులువుగా రుణాలు ఇస్తారు. ఈ కారణంగా పేద, మధ్యతరగతి కుటుంబాల వారు తమ వద్ద ఉన్న కొద్దిపాటి బంగారాన్ని బ్యాంకులలో తాకట్టు పెట్టి వారి అవసరాలను తీర్చుకుంటున్నారు.

ఆకర్షనీయమైన వడ్డీకి రుణాలు :

అవసరాలకు అప్పులు చేయాలంటే సులభమే దాన్ని తీర్చాలంటే మాత్రం చాలా కష్టంగా ఉంటుంది. బంగారం తాకట్టుపై బ్యాంకులన్నీ ఆకర్షణీయమైన వడ్డీకి రుణాలు అందిస్తాయి. దీంతో చిన్న చిన్న అవసరాలకు సైతం ఈ రుణాలపై కొందరు ఆధారపడుతున్నారు. ఇలా చేసిన అప్పులు ధనిక వర్గాల వారు సులభంగా తీర్చగలుగుతారు. అయితే పేద, మధ్య తరతరగతులకు చెందినవారికి ఇది తీర్చడం ఎంతో కష్టంతో కూడుకున్న పని. ఈ పరిస్థితులను ఆసరాగా చేసుకుని కొందరు వడ్డీ వ్యాపారులు రెచ్చిపోతున్నారు.

బంగారం విడిపిస్తామంటూ వ్యాపారం :

బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న రుణాలను పేద, దిగువ మధ్యతరగతివారు నిర్ణీత గడువులోగా తీర్చలేకపోవడం కొందరు వ్యాపారులకు వరంగా మారింది. వడ్డీ సహా రుణం మొత్తం చెల్లించి బంగారం విడిపిస్తామంటూ పలు ప్రైవేటు వ్యాపార సంస్థలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. బంగారం ధర భారీగా పెరిగిన నేపథ్యంలో బ్యాంకు రుణం తీర్చేశాక అదనంగా కొంత మొత్తం అప్పుగా ఇస్తామంటున్నాయి. కొద్ది మంది బ్యాంకుల నుంచి విడిపిస్తున్న బంగారాన్ని తమ వద్దే పెట్టుకుంటున్నారు. ఒక వేళ అప్పు తిరిగి చెల్లించకపోతే ఆ బంగారం వ్యాపారులపరం అవుతుంది.

సులభంగా తక్కువ వడ్డీలకే అని ఆశ చూపుతూ :

బంగారం ధర భారీగా పెరగడంతో బ్యాంకులు గతంలో కంటే సులభంగానే రుణాలిస్తున్నాయి. 8.35 శాతం వడ్డీకే బంగారం విలువలో 80 శాతం వరకూ ఇస్తున్నట్లు ఓ ప్రముఖ జాతీయ వాణిజ్య బ్యాంకు ఉన్నతాధికారి తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకం ఉంటే బంగారం విలువ ఆధారంగా గరిష్ఠంగా రూ.10 లక్షల వరకూ ఇస్తున్నారు. వాటిని కొందరు నిర్ణీత గడువులోగా తీర్చలేకపోతున్నారు. ఇలాంటి వారిని బ్యాంకులు ఎగవేతదారుల జాబితాలో చేర్చి బంగారాన్ని వేలం వేస్తాయి. ఇలా చేస్తే తమ పరువు పోతుందని భావించే వారికి కొందరు వ్యాపారులు, ప్రైవేటు సంస్థల వారు ఆశ చూపుతున్నారు.

తమ వద్దే బంగారం : ఈ వ్యాపారులు మొత్తం రుణాన్ని వడ్డీ సహా తీర్చేసి బంగారాన్ని బ్యాంకుల నుంచి విడిపించి తమ వద్ద ఉంచుకుంటున్నారు. బ్యాంకులో రుణం తీసుకున్నప్పటితో పోలిస్తే ధర భారీగా పెరగడంతో ప్రస్తుత ధర ప్రకారం అదనంగా రుణం ఇస్తున్నారు. ఇందుకు అధిక వడ్డీ వసూలు చేస్తున్నారు. ఎవరైనా బంగారం వదిలేయడానికి ఇష్టపడకపోతే, తీర్చేసిన రుణం తాలూకు సొమ్మును అధిక వడ్డీకి అప్పు ఇచ్చినట్లు ప్రామిసరీ నోట్లు రాయించుకుంటున్నారు.

సీఎం ఎదుట లొంగిపోయిన మల్లోజుల వేణుగోపాల్?

టీ మీడియా ,అక్టోబర్ 15 , ముంబై : లొంగిపోయిన మావోయిస్టు పార్టీ అగ్రనేత, మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్‌ను మహారాష్ట్ర పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా పాల్గొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు ఒక్కొక్కరిగా వచ్చి తమ ఆయుధాలను ముఖ్యమంత్రికి సమర్పించారు. జనజీవన స్రవంతిలో కలిసిపోయిన వారికి సీఎం భారత రాజ్యాంగం ప్రతులు అందజేశారు. వారి నిర్ణయాన్ని ప్రశంసిస్తూ ప్రధాన స్రవంతిలోకి ఫడణవీస్ ఆహ్వానించారు. మావోయిస్టు పార్టీలో రెండో స్థానంలో చలామణి అయిన ఆయన, మహారాష్ట్రలోని గడ్చిరోలీలో పోలీసుల ఎదుట నిన్న లొంగిపోయారు. ఆయుధాలను వీడి 60 మంది మావోయిస్టులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసి పోయారు.

వెల్లివిరిసిన మతసామరస్యం

హిందువులకు ముస్లింలు పత్తి పంపిణీ

టీ మీడియా ,అక్టోబర్ 15, ఢిల్లీ : భారతదేశ ప్రజలు దీపావళిని అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. దేశంలో ఇదొక అతిపెద్ద పండుగ అని చెప్పొచ్చు. అన్ని వర్గాల ప్రజలు దీపాల పండుగను ప్రజలు ఆనందంగా చేసుకుంటారు. అయితే మధ్యప్రదేశ్?లోని ఓ గ్రామంలో హిందువులతో పాటు ముస్లింలు కూడా దీపావళిలో భాగమవుతారు. దీంతో అక్కడ మత సామరస్యం వెల్లివిరుస్తోంది. ఈ క్రమంలో రత్లాం జిల్లాలోని ఐదు గ్రామాల్లో జరిగే దీపావళి పర్వదినాన జరిగే వేడుకలపై ఈటీవీ భారత్ స్పెషల్ స్టోరీ.

వ్యాపారం కాదు- సంప్రదాయాన్ని కాపాడడం కోసమే!

రత్లాం జిల్లాలోని సెమ్లియా గ్రామంలో మత సామరస్యం వెల్లివిరిస్తోంది. అక్కడి ఉన్న ముస్లిం ప్రజలు దీపావళి పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటారు. సమీపంలోని ఐదు గ్రామాల ప్రజలకు దీపాలు వెలిగించడం కోసం ఉపయోగించే ఒత్తులను తయారుచేసేందుకు పత్తి పంపిణీ చేస్తూ పండగలో పాలుపంచుకుంటున్నారు. ఇదేదో వ్యాపారం కోసం కాకుండా, తరతరాలుగా ఇదే సంప్రదాయాన్ని అక్కడ ఉన్న ముస్లిం కుటుంబాలు కొనసాగిస్తున్నాయి. దీంతో వారు చూపిస్తున్న మత సామరస్యంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

గోవర్ధన పూజల కోసం పత్తి వాడకం

సెమ్లియా గ్రామంలో గఫుర్ ఖాన్ మన్సూరి, రంజాని మన్సూరి, ఇషాక్ షా, యూసుఫ్ మన్సూరి కుటుంబాలు తమ పూర్వీకుల బాధ్యతలను కొనసాగిస్తున్నారు. ఇంటింటికీ పత్తిని పంపిణీ చేస్తున్నారు. తాను చుట్టుపక్కల గ్రామాలలో దీపావళి ఒత్తుల కోసం పత్తిని పంపిణీ చేయడం ప్రారంభిస్తానని యూసుఫ్ మన్సూరి తెలిపాడు. ప్రజలు దీపాల ఒత్తులు తయారు చేయడానికి తానిచ్చే పత్తిని ఉపయోగిస్తారని చెప్పాడు. కొత్త పత్తిని గోవర్ధన పూజకు కూడా వాడుతారని వెల్లడించాడు. సెమ్లిమా సమీపంలోని ఐదు గ్రామాలకు తాము పత్తిని పంపిణీ చేస్తామని స్పష్టం చేశాడు. ఈ సంప్రదాయం తరతరాలుగా వస్తోందన్నాడు.

పత్తి ఇచ్చినందుకు ధాన్యాలు, డబ్బులు

కాగా, సెమ్లిమా గ్రామంలోని ముస్లిం కుటుంబాలు పత్తిని కొనుగోలు చేసి, అమ్ముతుంటాయి. అలాగే పత్తితో దుప్పట్లు తయారు చేసి విక్రయిస్తుంటాయి. ఇదే అక్కడి ముస్లింల సంప్రదాయ వృత్తి. కానీ ఇప్పుడు కాలం మారింది. ఈ వ్యాపారం, చేతివనులు అంతరించిపోయే దశలో ఉన్నాయి. ఇదే విషయంపై యూసుఫ్ మన్సూర్ ఆవేదన వ్యక్తం చేశాడు. "గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కాటన్ పరుపులు, దుప్పట్లు వాడుతున్నారు. అవి అక్కడ ప్రాచుర్యం పొందాయి కూడా. అందుకే మాకు కొంత ఉపాధి లభిస్తుంది. అదనంగా మేము దీపావళికి ఇంటింటికీ పత్తిని పంపిణీ చేస్తాం. అందుకు బదులుగా ప్రజలు స్వచ్ఛందంగా ధాన్యాలు లేదా డబ్బును విరాళంగా ఇస్తారు. నేను, నా వర్గం ప్రజలు దీపావళి పండుగ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ఇలా దీపావళికి పత్తిని పంచే సంప్రదాయం గత నాలుగు తరాలుగా పత్తిని పంపిణీ చేస్తోంది. ఇదే విషయంపై సెమ్లియా గ్రామ మాజీ సర్పంచ్ నరేంద్ర జైన్ హర్షం వ్యక్తం చేశారు. "ప్రతి పండుగను తమ గ్రామస్థులు, ప్రాంతవాసులు మతపరమైన ఐక్యత, మత సామరస్యంతో జరుపుకుంటారు. అన్ని మతాలు, వర్గాల ప్రజలు అన్ని పండుగలను గౌరవిస్తారు. అలాగే పర్వదినాలను జరుపుకుంటారు" అని నరేంద్ర జైన్ తెలిపారు.మరోవైపు, మన్సూరి ఫ్యామిలీ దీపావళి సందర్భంగా పత్తిని పంపిణీ చేయడంపై సెమ్లియా సహా సమీప గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "మన్సూరి కుటుంబం గత కొన్ని తరాలుగా ఇక్కడ పత్తిని పంపిణీ చేస్తోంది. వారి పత్తి లేకుండా దీపావళి అసంపూర్ణంగా ఉంటుంది." అని సెమ్లియా గ్రామస్థుడు ఆనంద్ పాల్ సింగ్ రాథోడ్ అభిప్రాయపడ్డాడు.కాగా, భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో పండుగల స్ఫూర్తి, ప్రాముఖ్యత ఇంకా సజీవంగా ఉంది. పలు ప్రాంతాల్లో పండగల సమయంలో మత సామరస్యం వెల్లివిరుస్తుంటుంది. దీపావళి సమయంలో తమ పూర్వీకులు తీసుకొచ్చిన సంప్రదాయాన్ని యూసుఫ్ మన్సూరి ఇంకా కొనసాగిస్తున్నారు, సైకిళ్లపై ఇంటింటికీ వెళ్లి పత్తిని పంపిణీ చేసే బాధ్యతను తీసుకుంటున్నారు. గ్రామస్థులు కూడా యూసుఫ్?ను గౌరవంతో చూస్తున్నారు.



డిసిసి అధ్యక్షుని ఎంపిక

-పరిశీలనకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి

టీ మీడియా, అక్టోబర్ 15 ,ఆత్మకూర్ :మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు కు ఏఐసీసీ పరిశీలకులు, పాండిచ్చేరి మాజీ సీఎం నారాయణస్వామి, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి విచ్చేశారు. వనపర్తి డి సి సి అధ్యక్ష ఎంపిక కోసం వారు ఆత్మకూరు వచ్చారు. పట్టణంలో ఓ ఫంక్షన్ హాలులో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.రాహుల్ గాంధీ నాలుగు నెలలు,నాలుగువేల కిలోమీటర్లు చేపట్టిన జోడోయాత్ర చారిత్రక పాదయాత్ర అని నారాయణ స్వామి అన్నారు.మోడీ ప్రభుత్వం లో 12 ఏండ్లుగా ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదని, బీహార్ లో ఎలాగైనా ఎన్నికలు గెలవాలని ఓట్ల చోరీకి పాల్పాడుతోందని ఆయన దుయ్యాబట్టారు.రాహుల్,సోనియా ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుడి ఎంపిక లో కార్యకర్తల అభిప్రాయం తీసుకుంటున్నామన్నారు ఏఐసీసీ పరిశీలకులు నారాయణస్వామి.మక్తల్ లో మళ్ళీ కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతు...ఒక సీఎం గా చేసి మూడు సార్లు కేంద్ర మంత్రి గా చేసిన వ్యక్తి డీసీసీ ఎంపికకు రావడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం అని అన్నారు. అందరిని కాలుపొకొని పోయే వ్యక్తికే డీసీసీ పీఠం అని దానికోసమే ఈ కార్యకర్తల అభిప్రాయామన్నారు.పేదోడి గురించి ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,ఆర్థికమాంద్యం ఉన్నా లోటు బడ్జెట్ ఉన్నా సీఎం సంక్షేమ పథకాలు ఆగలేదన్నారు. చివరి బీద వాడి వరకు కూడా సంక్షేమ పథకాలు అందించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.రోటి కాపీడా ఔర్ మాఖాన్, గరిబి హటావో నినాదం గా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుండన్నారు.ప్రజలు అడిగినా అడగకున్నఅభివృద్ధి చేస్తాననిప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానన్నారు. మంత్రి శ్రీహరి. ఆత్మకూరు లో 50 పడకల ఆసుపత్రి కి సీఎం సీఎం చేతుల మీదుగా భూమి పూజ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే గద్వాల ఆత్మకూరు ను కలిపే విధంగా 123 కోట్ల బడ్జెట్ తో కృష్ణా నదిపై వంతెనకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి శ్రీహరి తెలిపారు.ఆత్మకూరు అమరచింత మండలాల్లో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి రూపురేఖలు మారుస్తానన్నారు. ఈ అభివృద్ధి ప్రోగ్రెస్ రిపోర్ట్ ప్రతి ఇంటికి పంపిస్తానన్నారు. నియోజకవర్గంలోనిప్రతి మండలం లో ప్రతిఒక్కరిని పేరు పెట్టి పిలిచే వ్యక్తి ని నేను అన్నారు. గత బిఆర్ఎస్ ఎమ్మెల్యేను ప్రజలు కూడా గుర్తుపట్టలేని దుస్థితి లో ఉండేదన్నారు.ప్రజల కోసం కార్యకర్తలు కష్టపడాలని కార్యకర్తల కోసం నేను కష్టపడ్డ అన్నారు మంత్రి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరు ఎవ్వరిని అంటే వాళ్ళనే అభ్యర్తులు గా నిలబెడతానన్నారు.నేను పదవులు అమ్ముకొనే వ్యక్తిని కాను అని నమ్ముకొనే వ్యక్తినని మంత్రివాకిటి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమం లో పీసీసీ పరిశీలకులు బొజ్జ సంధ్య మాట్లాడుతూ కష్టపడ్డా కార్యకర్తకే డీసీసీ అధ్యక్ష పదవి వస్తుందని దీని కోసం ప్రతీ కార్యకర్త అభిప్రాయం పీసీసీ తీకుంటుందని తెలిపారు.మంత్రి శ్రీహరి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాడని,పేద లేదు ధనికుడు లేడు ఎవ్వరైనా భుజం మీద చేయి వేసి మాట్లాడే వ్యక్తి శ్రీహరి అని బొజ్జ సంధ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి పరిశీలకులు, ఎమ్ ఎల్ సి అమీర్ అలీ ఖాన్, నాగరాజు గౌడ్, వనపర్తి మాజీ డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ఆయుబ్ ఖాన్, కృష్ణ మురళి, తులసి రాజ్, పరమేష్ నల్గొండ శీను, అక్షర నాగేష్ ,మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళాల రక్షణకు..

పోలీస్ భరోసా

టీ మీడియా ,అక్టోబర్ 15, మెదక్ జిల్లా బ్యూరో:సంగారెడ్డి జిల్లా భరోసా 5 వ వార్షికోత్సవం ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మహిళల, బాలికల భద్రతకు సంగారెడ్డి జిల్లా భరోసా పెద్దపీట. మహిళలు, పిల్లలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి.భరోసా 5వ వార్షికోత్సవ కార్యక్రమంలో భరోసా సిబ్బంది సేవలను కొనియాడిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మాట్లాడుతూ. మహిళలు, బాలల రక్షణ కోసం ప్రారంభించిన సంగారెడ్డి జిల్లా భరోసా సెంటర్ 28-ప్టెంబర్-2025 నాటికి విజయవంతంగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, పోక్సో, అత్యాచార కేసులలో మహిళలు, బాలలకు మానసిక, చట్టపరమైన సహాయం అందించడంలో, న్యాయ సలహాలు ఇవ్వడంలో భరోసా సెంటర్ కీలకపాత్ర పోషించిందని, సిబ్బంది సేవలను ఎస్పీ అభినందించారు.

మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను దృష్టిలో ఉంచుకొని, అన్ని రకాల సేవలను ఒకే గొడుగు క్రింద అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ డిజిపి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లాలో 28-సెప్టెంబర్-2020 న ప్రారంభమైన భరోసా సెంటర్ గడిచిన ఐదు సంవత్సరాలు పోక్సో, అత్యాచార కేసులలో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలందిస్తూ,సంగారెడ్డి జిల్లా ప్రజల మన్ననలు పొందడం జరుగుతుంది అన్నారు.

భరోసా సెంటర్ నందు శిక్షణ పొందిన సిబ్బంది, భాదిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో కొండత ధైర్యాన్ని నింపుతూ.., సమస్యలతో భరోసా సెంటర్ కు వచ్చిన వారికి నిష్ణాతులైన కౌన్సర్ లచే కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, పోక్సో మరియు అత్యాచార కేసుల్లో భాదిత మహిళలకు అన్ని రకాల సేవలు (మెడికల్, లీగల్ మరియు కాంపెన్సేషన్) ఒకే వేదికగా అందిస్తూ, భాదితులకు బాధ నుండి విముక్తి కల్పిస్తూ సత్వర న్యాయం చేకూరేలా సేవలందిస్తున్న భరోసా సిబ్బంది సేవలను ఎస్పీ కొనియాడారు. భరోసా సేవలు: గడిచిన 5 సంవత్సరాల నుండి ఇప్పటివరకు నమోదైన 657 పోక్సో అత్యాచార కేసుల్లో మెడికల్, లీగల్ సేవలను అందించడంతో పాటు 407 కేసులలో రూ:1,73,59,500/- కాంపెన్సేషన్, 24 మందికి మిషన్ వాత్సల్య స్కాలర్ షిప్ రూ: 6,40,0000/-, తక్షణ పరిహారంగా డి.ఎల్.ఎస్.ఎ నుండి ఒక లక్ష రూపాయలను, విక్టిమ్ అసిస్టెంట్ ఫండ్ క్రింద 50 మందికి రూ: 2,83,000/- ఇప్పించడం జరిగిందన్నారు. భరోసా సెంటర్ ద్వారా పోక్సో మరియు మహిళల పై అత్యాచార కేసులనునియంత్రించడానికి స్కూల్, కళాశాల లలో తరుచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోక్సో కేసు నమోదు అయినప్పటి నుండి చివరి వరకు బాధితులకు అండగా వుంటూ, నేరస్తులకు శిక్ష పడేలా చేయడమే భరోసా ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తమకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయస్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరం చేయడానికి వెనకడుగు వేస్తారని ఎస్పీ అన్నారు. భరోసా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎళ్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో కోఆర్డినేషన్ తో విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లా పోలీసు శాఖ నుండి ఎల్ల వేళలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భరోసా నోడల్ అధికారి/ అదనపు.ఎస్పీ రఘునందన్ రావ్, సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, ఎస్ఐ పూలబాయ్, జిల్లా ఇన్స్పెక్టర్స్ భరోసా కో-ఆర్డినేటర్ దేవ లక్ష్మీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్లో మంత్రి వాకిటి సమీక్ష

- ఇందిరమ్మ లబ్ధిదారులని ఇబ్బంది పెట్టొద్దు

టీ మీడియా, అక్టోబర్ 15, ఆత్మకూరు :తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతున్నారని రాష్ట్ర క్రీడలు యువజన శాఖ పశు వర్ధక శాఖల మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం ఆత్మకూర్ లోని మార్కెట్ యార్డులో టిపిసిసి అధికార ప్రతినిధి రాష్ట్ర గీతా పారిశ్రామిక డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా తో కలసి అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఆత్మకూరు అమరచింత మండలాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు కావలసినంత ఇసుకను సరఫరా చేయాలని ఎలాంటి ఇబ్బందులు రానీయకూడదని సూచించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి ఇసుక విషయంలో ఇబ్బందులు పెట్టవద్దని ఇందుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. చిన్న చిన్న విషయాలకు అధికారులు ఇబ్బందులు పెట్టకుండా అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చాంద్ పాషా, ఎంపీడీవో శ్రీపాద్, కమిషనర్ చికెనే శశిధర్ , సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్ , ఏపీఎం పారిజాతమ్మ, ఆయా శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పరమేష్ తులసిరాజ్ యాదవ్ , నల్లగొండ శ్రీనివాసులు , మాజీ జడ్పిటిసి బాలకృష్ణన్న తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలి

- ప్రభుత్వ పథకాలు నిలుపు చేయాలి.

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టీ మీడియా అక్టోబర్ 15: మెదక్ జిల్లా ప్రతినిధి :డ్రగ్స్ రహిత మెదక్ జిల్లా గా తీర్చి దిద్దాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు,జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ నిర్మూలించాలన్నారు.గ్రామాల్లో డ్రగ్స్ వ్యతిరేక కమిటీలు వేయాలన్నారు.గంజాయి సాగు చేస్తే రైతు బంధు,ఇతర ప్రభుత్వ పథకాలు నిలుపు చేయాలన్నారు. రైతు వేదికల వద్ద గంజాయి సాగు చేస్తే జరిగే పరిణామాలను రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ప్రతి పాఠశాల ,కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.గ్రామాల్లో, పట్టణాల్లో వివిధ కూడళ్ల వద్ద ,మెడికల్ షాప్ లు,పరిశ్రమల వద్ద తనిఖీలు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ డాబాలు వద్ద,వివిధ రాష్ట్రాల నుంచి పరిశ్రమలకు ఉపాధి కోసం వచ్చే వారిని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

టీ మీడియా ,అక్టోబర్ 15,మెదక్ జిల్లా బ్యూరో:ఎస్-న్యాబ్, మునిపల్లి పోలీసుల సంయుక్త ఆపరేషన్లో సుమారు 1.30 కోట్ల విలువ గల 260 కిలోల నిషేదిత ఎండు గంజాయి స్వాధీనం. నలుగురు అంతర్రాష్ట్ర అక్రమ రవాణాదారులు అరెస్ట్, బ్రీజ కార్ , 4-మొబైల్ ఫోన్లు, 130- ప్యాకెట్ల గంజాయి, రూ: 17,500/- నగదు సీజ్. కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్, సంగారెడ్డి నార్కోటిక్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్ సిబ్బందితో కలిసి డెక్కన్ టోల్ ప్లాజా, మునిపల్లి వద్ద మద్య రాత్రి అందాజ 01:30 గంటల సమయంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా హైదరాబాద్ వైపు నుండి సంగారెడ్డి జిల్లా మీదుగా మహారాష్ట్రా వెళుతున్న 1) ఎరుపు రంగు గల బ్రీజ కారు నెంబర్, 2) మహీంద్రా బొల్లేరో కారు గల వాటిని ఆపి తనిఖీ నిర్వహించగా 130-ప్యాకెట్ల ఎండు గంజాయిని గుర్తించడం జరిగింది. దాని విలువ సుమారు రూ: 1.30 కోట్లు ఉంటుంది. నిందితులను అదుపులోకి తీసుకొని, వివరాలు అడిగి తెలుసుకొనగా గంజాయి సరఫరాదారుడు రాజ్ కుమార్ చెప్పిన విధంగా చంద్రగిరి, గంజామ్ జిల్లా, ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయి అక్రమ రవాణా చేస్తూ, మహారాష్ట్రలోని మాలెగావ్ ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. నిందితుల వివరాలు: 1. పిటారా పరిచ్ఛా తండ్రి రెజిస్ పరిచ్ఛా, వయసు: 25 సంవత్సరాలు, కులం హరిజన్, వృత్తి: గంజాయి వ్యాపారం, నివాసం: చువాంగాపూర్ గ్రామం, అంతరబా మండలం, గజపతి జిల్లా, ఒడిశా రాష్ట్రం. 2. దేవిడ్ పాళ్ తండ్రి అబ్సలాం పాళే, వయసు: 23 సంవత్సరాలు, కులం హరిజన్, వృత్తి: హోటల్ వర్కర్, నివాసం: పెట్రోల్ బంక్ సమీపం, గజపతి నగర్, బెరహంపూర్, గంజాం జిల్లా, ఒడిశా రాష్ట్రం. 3. ధరంఛంద్ పైక్, తండ్రి విజయ్ కుమార్ పైక్, వయసు: 30 సంవత్సరాలు, కులం పైకో, వృత్తి: డ్రైవర్, నివాసం: క్రిస్టియన్ సాహి, మొహనా గ్రామం, మొహనా మండలం, గజపతి జిల్లా, ఒడిశా రాష్ట్రం. 4. సంజీవ్ కుమార్ పరిచ్ఛా, తండ్రి బిజయ్ కుమార్ నాయక్, వయసు: 35 సంవత్సరాలు, కులం హరిజన్, వృత్తి: వ్యవసాయం, నివాసం: చుడాంగాపూర్ గ్రామం, అంతరబా మండలం, గజపతి జిల్లా, ఒడిశా రాష్ట్రం.జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన కొండాపూర్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్, సంగారెడ్డి నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్ సిబ్బంది, క్లూస్ టీం సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

బాల్య వివాహాల రహిత జిల్లాగా మెదక్

కలెక్టర్ రాహుల్ రాజ్ టి

టీ మీడియా అక్టోబర్ 15, మెదక్ జిల్లా ప్రతినిధి:కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం బాల్యవివాహ లేని జిల్లాగా కావటానికి గాను దేవాలయాల్లో బాల్య వివాహాలు జరగకుండా నోటీస్ బోర్డు లను ఏర్పాటు చేయటకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తయారుచేసిన గోడ పత్రిక ను కలెక్టర్ రాహుల్ రాజ్ టి ,డబ్ల్యూ ఓ హేమ భార్గవి, తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఏ ఒక్క బాల్య వివాహాలు జరగకూడదని, అందుకోసం ప్రతి ఒక్కరూ చిత్త శుద్ధితో పని చేయాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ డైరెక్టర్ వంగరి కైలాస్ , సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాజు, సిబ్బంది యాదగిరి, సంజీవ్, నవనీత మొదలగు వారు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

టీ మీడియా అక్టోబర్ 15 మెదక్/ పాపన్నపేట:పాపన్నపేట జూనియర్ కళాశాలకు చెందిన లోకేష్ ఎస్జీఎఫ్ క్రీడలలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు సార్, స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్ సార్ తెలిపారు.పటాన్చెరులో జరిగిన ఉమ్మడిజిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. మారుమూల గ్రామమైన కొడుపాకకు చెందిన లోకేష్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల కళాశాల సిబ్బంది తదితరులు విద్యార్థిని అభినందించారు.న తెలిపారు. మారుమూల గ్రామమైన కొడుపాకకు చెందిన లోకేష్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల కళాశాల సిబ్బంది తదితరులు విద్యార్థిని అభినందించారు.

అబ్దుల్ కలాం సేవలు మరువలేనివి

-అడుగుజాడల్లో యువత నడవాలి.

టీ మీడియా, అక్టోబర్ 1,: మెదక్ జిల్లా ప్రతినిధి: భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు బుధవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలో బొడ్మట్ పల్లి చౌరస్తాలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి గ్రామ తాజా మాజి సర్పంచ్ కలాలి స్వరూప దశరథ్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లీడ్ ఇండియా మాస్టర్ ట్రైనర్ కొటంగారి శంకరయ్య మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం పేపర్ బాయ్ నుండి ప్రెసిడెంట్ వరకు ఎదిగిన మహానీయుడు ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగినటువంటి మహోన్నతమైనటువంటి వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అందుకే యుఎన్ఓ అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా ప్రకటించడం మన దేశానికి గర్వకారణం అంతేకాకుండా అబ్దుల్ కలాం గారు డిఆర్డిఓ ఇస్రో వంటి వాటిలో కీలక పాత్ర పోషించి దేశ ఖ్యాతిని చాటారు.ఇటువంటి మహనీయుని వేడుకలు ఘనంగా జరుపుకోవడం ప్రతి ఒక్క భారతీయుని బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ చీలపల్లి రవిశంకర్, ఘటంగారి ఈశ్వరప్ప ,కంకర భరత్ భూషణ్, కలాలి రాజేశ్వర్ గౌడ్, కొటంగారి పాపయ్య,కొల్లపల్లి శ్రీనివాస్, తలారి మందీర్, కంకర విఠల్, బేగరి శంకరయ్య,పాండు, నాగయ్య,కంకర చెన్నయ్య, తంప్లూరి కృష్ణ,భవాని అరుణ్,కంకర మల్లయ్య,కంకర బీరప్ప,కంకర మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు

టీ మీడియా ,అక్టోబర్ 15, దేవరకద్ర

దేవరకద్ర మండలం బస్వాయిపల్లి గ్రామంలో పశువులకు (బర్రెలు,ఆవులు ,దూడలకు)ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు 7వ విడత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చేసిన జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి మధుసూదన్ గౌడ్ , అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మమత ,ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు , దేవరకద్ర పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ , మహబూబ్నగర్ రూరల్ మండలం పశువైద్యాధికారి డాక్టర్ జి షాన్ అలీ,ఎంపీడీవో డాక్టర్ శ్రీనివాసరావు, ఎంఆర్ఓ మేడం దీపిక , ఎంపి ఓ లక్ష్మి నర్సింహులు, కాంగ్రెస్ మండలం పార్టీ అధ్యక్షుడు అంజలి రెడ్డి , బస్వాయిపల్లి గ్రామ కాంగ్రెస్ సినియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, బాలరాజ్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విక్రవర్ధన్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గోవర్ధన్,మండల నాయకులు శివ కుమార్ , ఫక్రుద్దీన్, సురేష్, ఆటో సాయిలు, వాకిటి లక్ష్మీనారాయణ, శ్రీహరి, గ్రామ యూత్ ఉపాధ్యక్షుడు బోయ రాజు, గ్రామ ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మరియు దేవరకద్ర మండలం పశువైద్య సిబ్బంది మరియు గోపాల్ మిత్రలు గ్రామ రైతులు పాల్గొన్నారు.

నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

టీ మీడియా, అక్టోబర్ 15, మేడ్చల్:బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీస్సులతో బుధవారం నామినేషన్ దాఖలు చేయడానికి నగరంలోని తెలంగాణ భవన్ నుంచి బయల్దేరిన బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ కి బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేశారు.

బిసి బంద్ నువిజయవంతంచెయ్యాలి

-సంఘం మండల అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్

టీ మీడియా,అక్టోబర్15, ఎండపల్లి:బీసీ సంఘాల ఐక్య కార్యచరణ సమితి చైర్మన్ ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈనెల 18న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఎండపల్లి మండల శాఖ అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్ బిసి లను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీరో జారీ చేస్తే, సదరు జీవ పై హైకోర్టు స్టే విధించడం అత్యంత బాధాకరమని, రాష్ట్ర ఎన్నికల్లో హైకోర్టు జోక్యం చేసుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. హైకోర్టు స్టే విధించినందుకు నిరసనగా చేపడుతున్న బంద్ కు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంపూర్ణంగా మద్దతు తెలిపాలని, బీసీ కుల సంఘాల నాయకులంతా బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బిజెపిలో చేరిన కాంగ్రెస్ నాయకులు

టీ మీడియా అక్టోబర్ 15 అమరచింత:వనపర్తి జిల్లా అమరచింత మండలం నందిమల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలోకి భారీ చేరికలు చేయడం జరిగింది బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి నాయకత్వంలో నందిమల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు 30 మంది నాయకులు బిజెపి పార్టీలో చేరారు. నందిమల్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి సీనియర్ వార్డు మెంబర్ నారాయణ మిగతా నాయకులు ఈరోజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీలో చేరారు. దేశంలో నరేంద్ర మోడీ పాలనకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై రాబోయే స్థానిక సంస్థలో ఎంపీటీసీ జెడ్పిటిసి సర్పంచ్ వార్డ్ మెంబర్లను గెలిపించుకొని నందిమల్ల గ్రామంలో బీజేపీ పాలనను తీసుకురావాలని బిజెపి పార్టీలో చేరిన నాయకులు, ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు మంగ లావణ్య మండల ప్రధాన కార్యదర్శి లు మల్లారెడ్డి వినోద్ బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గుడ్‌న్యూస్.. దీపావళి సెలవులు పొడిగింపు!

టీ మీడియా ,అక్టోబర్ 15, హైదరాబాద్ : ఈ నెల దేశవ్యాప్తంగా పండుగల నెల. అక్టోబర్ నెల దసరా, దీపావళి, ఛత్ వంటి ప్రధాన పండుగలకు నాంది పలుకుతుంది. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా దీపావళి, ఛత్ జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో పలు రాష్ట్రాలు పాఠశాలలకు సెలవులు ప్రకటించడం ప్రారంభించాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు హర్యానా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో దీపావళి జరుపుకుంటారు, బీహార్‌లో ఛత్ జరుపుకుంటారు. తేదీల వారీగా సెలవు సమాచారం గురించి తెలుసుకుందాం..

తెలుగు రాష్ట్రాల్లో..

ఈ దీపావళికి ఇటు తెలంగాణ, అటు ఆంధ్ర ప్రదేశ్ లో కేవలం ఒకేరోజు అధికారిక సెలవుంది. కానీ ఓ ఆదివారం కలిసిరావడంతో రెండ్రోజులు సెలవులు వస్తున్నాయి. ఆసక్తికర విషయం ఏంటంటే తెలంగాణ విద్యార్థులు, ఉద్యోగులకు మరో సెలవు కలిసివచ్చే అవకాశాలున్నాయి. దీంతో దీపావళి హాలిడేస్ మూడ్రోజులకు పెరిగేలా ఉంది. శనివారం నాడు చాలా పాఠశాలలు మూసి ఉండే అవకాశం ఉంది. అంతేకాదండోయ్ శనివారం తెలంగాణలో బిసి సంఘాలు తమ రిజర్వేషన్ల పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేసేందుకు బంద్‌కు పిలుపునిచ్చాయి. దీంతో తెలుగు రాష్ట్రాలకు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు ఉండే అవకాశం ఉంది.తెలంగాణలో అక్టోబర్ 21న అదనపు సెలవు ఉండవచ్చని సమాచారం వస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. దీనిని కూడా ప్రభుత్వం సెలవుగా ప్రకటిస్తే మొత్తం నాలుగు రోజులు ఉండే అవకాశం ఉంది. మొత్తం మీద, దీపావళి సీజన్ విద్యార్థులకు అదనపు ఉత్సాహాన్ని తీసుకొచ్చింది.

రాజస్థాన్‌లో సెలవులు:

రాజస్థాన్ సెకండరీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సీతారాం జాట్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, రాష్ట్రంలో దీపావళి సెలవులను పొడిగించారు. మొదట అక్టోబర్ 16 నుండి 27 వరకు సెలవులు ఉంటాయని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ.. ఈ సెలవులు ఇప్పుడు అక్టోబర్ 13 నుండి అమలులోకి వచ్చాయి. అయితే, మొత్తం సెలవు కాలం ఆదివారం (అక్టోబర్ 12) తో సహా 12 రోజులు ఉంటుంది. ఈ కాలంలో జైపూర్, జోధ్‌పూర్, బికనీర్, ఉదయపూర్, అజ్మీర్, కోటా డివిజన్లలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మూసి ఉంటాయి. రాజస్థాన్‌లోని పాఠశాలలు ఇప్పుడు అక్టోబర్ 25న తిరిగి తెరుచుకుంటాయి.

ఉత్తరప్రదేశ్‌లో 4 రోజుల సెలవులు:

ఉత్తరప్రదేశ్‌లో దీపావళి కారణంగా అక్టోబర్ 20 నుండి 23 వరకు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అక్టోబర్ 19 ఆదివారం కావడంతో దీనికి మరో రోజు జోడించింది ప్రభుత్వం. ఈ సెలవు ఉత్తర్వు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వర్తిస్తుంది.

బీహార్‌లో సుదీర్ఘ సెలవులు ఉంటాయి:

దీపావళి, ఛత్ పండుగల కారణంగా బీహార్‌లోని పాఠశాలలు 2025 అక్టోబర్ 20 నుండి 29 వరకు మూసి ఉంటాయి. అంటే రాష్ట్రం మొత్తం 10 రోజుల సెలవులు ఉండనున్నాయి. ఈ సెలవులు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వర్తిస్తాయి.

హర్యానాలో 5 రోజులు సెలవులు:

దీపావళి పండుగ కారణంగా హర్యానాలోని పాఠశాలలు అక్టోబర్ 19 నుండి 23, 2025 వరకు ఉంటాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులకు మొత్తం ఐదు రోజులు సెలవులు లభిస్తాయి. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, ఇతర హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో కూడా సెలవులు ప్రకటించారు. ఈ తేదీల గురించి వారి సంబంధిత పాఠశాలల నుండి సమాచారాన్ని పొందవచ్చు. సెలవులు రాష్ట్రాన్ని బట్టి మారవచ్చని దయచేసి గమనించండి.

'అతడే ఆమె' పేర్లు మార్చుకుని చాటింగ్

- వృద్ధుడి నుంచి రూ. కోటి దోపిడీ

టీ మీడియా ,అక్టోబర్ 15, గుంటూరు : శైలజ, సుజాత, సునీత, నీలిమ ఇవన్నీ ఒకరి పేర్లే. అతడే ఆమెగా పేర్లు మార్చుకుని సామాజిక మాధ్యమాల్లో పురుషులను ఆకర్షించి డబ్బులు గుంజుతున్న వ్యక్తిని గుంటూరు జిల్లాలోని పట్టాభిపురం పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి మంగళవారం ఎస్పీ వకుల్ జిందాల్ వివరాలను వెల్లడించారు.

అతడే ఆమెగా మారి పలు మోసాలు

బాపట్ల జిల్లా ఇంకొల్లుకు చెందిన చోడ చైతన్యకృష్ణపవన్ ఇంజినీరింగ్ చేసి హోటల్‌లో చెఫ్‌గా పని చేసేవాడు. ఆన్‌లైన్ జూదానికి అలవాటు పడిన అతను డబ్బుల కోసం సైబర్ నేరాలకు పాల్పడ్డాడు. ఫేస్‌బుక్‌లో అమ్మాయిల పేర్లతో నకిలీ ఖాతాలను తెరిచి పురుషులకు ఫ్రెండ్ రిక్వెస్టులు పంపి, వారితో అమ్మాయిలా చాటింగ్?లు చేసేవాడు. అంతేకాకుండా కాల్‌బాయ్‌లా పని చేస్తే డబ్బులు ఇస్తామని మెసేజ్‌లను పంపి వారిని ముగ్గులోకి దింపి రిజిస్ట్రేషన్ పేరుతో దాదాపు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు నగదును తన ఖాతాల్లో వేయించుకునేవాడు.

వృద్ధుడి వద్ద రూ.కోటి దోచేశాడు

గుంటూరు ఎస్‌వీఎన్‌కాలనీకి చెందిన 68 ఏళ్ల వృద్ధుడితో శైలజ పేరుతో చాటింగ్ చేశాడు. కాల్‌బాయ్‌గా వెళ్తే డబ్బులొస్తాయని చెప్పాడు. ఇలాంటివి ఇష్టం లేదని ఆయన చెప్పినా వినకుండా పది రోజుల పాటు విసిగించాడు. తర్వాత వేరే నంబరు నుంచి ఫోన్ చేసి తాను పోలీసునని మహిళతో అసభ్యకరంగా చాటింగ్ చేస్తున్నట్టు నీ మీద కేసు నమోదైందని భయభ్రాంతులకు గురి చేశాడు. నిన్ను ఈ కేసు నుంచి తప్పించడానికి నాకు కావాల్సిన డబ్బులివ్వాలని బెదిరించాడు. అనంతరం మరుసటి రోజు వేరే నంబరు నుంచి ఫోన్ చేసి ఐటీ అధికారినని రైసుమిల్లులో సోదాలకు వస్తున్నానని చెప్పాడు. అలా పలు రకాలుగా వేధించి విడతలవారీగా రూ.కోటి వరకు అతని ఖాతాలోకి జమ చేయించుకున్నాడు.

అరెస్టు చేసిన పోలీసులు

అనంతం మోసపోయానని ఆలస్యంగా గ్రహించిన వృద్ధుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనంతరం ఎస్పీ వకుల్‌జిందాల్ పర్యవేక్షణలో ఐసీకోర్ సీఐ నిస్సార్‌బాషా, ఎస్సైలు రాజ్‌కుమార్, ప్రదీప్, సిబ్బంది తదితరులు కేసుపై దర్యాప్తు చేసి, నిందితుడు చైతన్యకృష్ణపవన్‌ను అరెస్టు చేశారు. ఇతను గతంలో సైతం పలువురి నుంచి రూ. 24 లక్షల వరకు డబ్బులను కాజేశాడు.నిందితుడు కాల్‌బాయ్‌గా పని చేయడానికి అంగీకరించిన వారిని పోలీసునని చెప్పి బెదిరించేవాడు. దాదాపు పదికి పైగా చరవాణి నంబర్లు ఉపయోగించి, గొంతు మార్చి కానిస్టేబుల్ సుబ్బు, కోర్టు కానిస్టేబుల్ తేజ, సైబరాబాద్ ఎస్సై శ్రీనివాస్, అనంతపురం సీఐ ప్రభాకర్‌రెడ్డి, హైకోర్టు న్యాయవాది సత్యనారాయణ అని మాట్లాడి అందరినీ బురిడీ కొట్టించేవాడు. ఈ కేసు నుంచి తప్పించటానికి డబ్బులివ్వాలని బెదిరించి తన ఖాతాలో జమ చేయించుకునేవాడు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్‌రెడ్డి

టీ మీడియా ,అక్టోబర్ 15, హైదరాబాద్ : జూబ్లీహిల్స్? అసెంబ్లీ ఉప ఎన్నికకు సంబంధించి అభ్యర్థిని బీజేపీ ప్రకటించింది. ఈ మేరకు లంకల దీపక్?రెడ్డి పేరును ఆ పార్టీ హైకమాండ్ ఖరారు చేసింది. పార్టీ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఇప్పటికే తమ అభ్యర్థులను కాంగ్రెస్?, బీఆర్ఎస్?లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా బీజేపీ అభ్యర్థిని ప్రకటించడంతో ఎన్నికల ప్రచారం ఊపందుకోనుంది.

గతంలోనూ పోటీచేసిన దీపక్ రెడ్డి :

2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆయన ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న బీఆర్ఎస్? ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆయన మృతితో ఆ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 11వ తేదీన పోలింగ్ నిర్వహించి 14న ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు.

రసవత్తరంగా మారిన ఉపఎన్నికల పోరు :

కాంగ్రెస్?, బీఆర్ఎస్? పార్టీలు ఇప్పటికే తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించాయి. తాజాగా బీజేపీ కూడా అభ్యర్థిని ఖరారు చేయడంతో రాష్ట్ర రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఈ ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఈ నేపథ్యంలోనే జూబ్లీహిల్స్? ఎమ్మెల్యే స్థానాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్? బావిస్తుండగా, ఆ స్థానంలో తమ అభ్యర్థిని ఎలాగైనా గెలిపించుకోవాలని అధికార కాంగ్రెస్? పార్టీ ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. అభ్యర్థిని ఎంపిక చేసే విషయంలో చివరి వరకు ఆచితూచి అడుగులు వేసిన బీజేపీ ఎట్టకేలకు తమ అభ్యర్థిని ప్రకటించింది. ఆ స్థానంలో ఎలాగైనా తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. దీంతో ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే పీఠాన్ని

దక్కించుకోబోయేది ఎవరో అని రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఆయా పార్టీలు ఇప్పటికే తమ ప్రచారాల్లో వేగం పెంచారు.

నామినేషన్ దాఖలు చేసిన మాగంటి సునీత :

జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్?) అభ్యర్థిగా మాగంటి సునీత నామినేషన్?ను దాఖలు చేశారు. షేక్‌పేట తహసీల్దార్(మండల రెవెన్యూ అధికారి) కార్యాలయంలో ఆమె నామపత్రాలను సమర్పించారు. ఆమె వెంట పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, తలసాని, పద్మారావు, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు. బీఆర్ఎస్? పార్టీ నేతలు ఇప్పటికే ఆమె తరఫున నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్? పార్టీ తమ అభ్యర్థిని ఇప్పటికే ప్రకటించింది

రోజుకు కేవలం 2 మిరియాలతో...

రోగాలన్నింటికి చెక్

టీ మీడియా ,అక్టోబర్ 15,ఆరోగ్యం : నల్ల మిరియాలు మన వంటగదిలో కేవలం రుచిని పెంచే మసాలా దినుసు మాత్రమే కాదు.. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఔషధం కూడా. ఆ మీ దినచర్యలో ప్రతిరోజూ కేవలం 2 నల్ల మిరియాలను చేర్చుకోవడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. నల్ల మిరియాలలో మెగ్నీషియం, రాగి, ఐరన్, కాల్షియం, పాస్పరస్, పొటాషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో తోడ్పడతాయి.

జీర్ణవ్యవస్థ - మలబద్ధకం

ప్రతిరోజూ రెండు నల్ల మిరియాలు తీసుకోవడం వల్ల మీ జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఇది పేగులను శుభ్రపరచడంలో, శరీరం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కడుపు మృదువుగా ఉండి, మలబద్ధకం, గ్యాస్ లేదా ఉబ్బరం వంటి సమస్యలు తగ్గి ఆకలి కూడా మెరుగుపడుతుంది.

బరువు తగ్గడంలో

మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నట్లయితే నల్ల మిరియాలు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిలో ఉండే పైపెరిన్ అనే పదార్థం శరీర కొవ్వును తగ్గించి, జీవక్రియను వేగవంతం చేయడానికి సహాయపడుతుంది. జీవక్రియ పెరిగినప్పుడు, బరువు క్రమంగా తగ్గుతుంది.

జలుబు, దగ్గుకు

జలుబు, దగ్గుకు నల్ల మిరియాలు ఒక శక్తివంతమైన సహజ నివారణ. పైపెరిన్ భాగం శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తుంది. ఇది దగ్గు ద్వారా ఉత్పత్తి అయ్యే కఫాన్ని మృదువుగా చేసి శరీరం నుండి బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది గొంతులో దురద, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుండి ఉపశమనం ఇస్తుంది.

రక్తపోటు నియంత్రణ

రక్తపోటు సమస్య ఉన్నవారికి నల్ల మిరియాలు ప్రయోజనకరం. వీటిలోని యాంటీఆక్సిడెంట్లు, పైపెరిన్ రక్త ప్రవాహాన్ని మెరుగుపరిచి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది శరీరంలో సోడియం, కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేయడానికి తోడ్పడుతుంది. తద్వారా రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.

చర్మాన్ని మెరుగుపరుస్తుంది

నల్ల మిరియాలలో ఉండే సహజ పదార్థాలు చర్మానికి మేలు చేస్తాయి. ఇది చర్మంలోని అదనపు బ్యాక్టీరియాను, మెలనిన్‌ను నియంత్రిస్తుంది. తద్వారా చర్మంపై మచ్చలు, సంబంధిత సమస్యలు తగ్గుతాయి. యాంటీ-ఆక్సిడెంట్ లక్షణాలు చర్మాన్ని సూక్ష్మక్రిముల నుండి రక్షించి, ప్రకాశవంతంగా మరియు మృదువుగా ఉంచుతాయి.

రోగనిరోధక శక్తి

మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉంటే నల్ల మిరియాలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. పైపెరిన్, యాంటీ-ఆక్సిడెంట్ భాగాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడి, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. కేవలం రెండు మిరియాలు మీ దినచర్యలో ఒక చిన్న భాగం అయినప్పటికీ, అవి మీ ఆరోగ్యానికి పెద్ద మేలు చేస్తాయని గుర్తుంచుకోండి.

మూడు దశల్లో శ్రీశైల క్షేత్ర సమగ్రాభివృద్ధి

- పీఎం మోదీకి సీఎం ప్రతిపాదన!

టీ మీడియా ,అక్టోబర్ 15 , శ్రీశైలం : శ్రీశైల మహా క్షేత్రాన్ని తిరుమల తరహాలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. దోర్నాల నుంచి శ్రీశైలం వెళ్లే ఘాట్ రోడ్ విస్తరణ మొదలుకొని, ఆలయ పరిధిలో భక్తుల కోసం వసతులు భారీగా పెంపు, ఇతర ఏర్పాట్లు తదితరాలన్నింటినీ చేపట్టేందుకు సన్నద్ధమవుతోంది. అయితే ఆ ప్రాంతమంతా నాగార్జునసాగర్-శ్రీశైలం వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం (టైగర్ రిజర్వ్) కింద ఉంది. ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టాలన్నా అటవీశాఖ అభ్యంతరం చెబుతుంటుంది.ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో అటవీ, దేవాదాయశాఖల అధికారులు శ్రీశైలంలో ఏయే ప్రాజెక్టులకు ఎంత అటవీ భూములు కావాలో, వీటికి ప్రత్యామ్నాయ భూములు ఎక్కడ ఇవ్వొచ్చో నివేదిక రూపొందించారు. ఈ నెల 16న శ్రీశైల మల్లన్న దర్శనానికి వస్తున్న ప్రధాని మోదీకి చంద్రబాబు ఈ నివేదిక అందజేసి, ఆలయాభివృద్ధికి అటవీ భూమిని శ్రీశైలం దేవస్థానానికి కేటాయించాలని కోరనున్నారు.

మూడు దశల్లో అభివృద్ధి: ప్రస్తుతం శ్రీశైల క్షేత్రం, అక్కడి టౌన్‌షిప్ తదితరాలన్నీ కలిపి 680 ఎకరాల్లో ఉన్నాయి. ఇందులో 165 ఎకరాలే అటవీశాఖ డీ-రిజర్వ్ చేసి ఆలయానికి కేటాయించింది. మిగిలిన భూమి అటవీశాఖ కిందకే వస్తుంది. ఇప్పుడు మొత్తం 680 ఎకరాల్లోని తొలి దశలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నారు. రెండో దశలో 2,200 ఎకరాల్లో, మూడో దశలో 2000 ఎకరాల్లో కలిపి మొత్తం 4,880 ఎకరాల్లో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. 50 వేల మందికి వసతి కల్పించేలా నిర్మాణాలు చేయాలనుకుంటున్నారు. అదనంగా 100 ఎకరాల్లో పార్కింగ్ స్థలం కేటాయింపు. అటవీ ప్రాంతంలో ఆత్మకూరు, వెంకటాపురం, కైలాసద్వారం మీదుగా కాలినడకన శ్రీశైలం చేరుకునే భక్తులకు ఈ మార్గంలో 5 కి.మీ.కు ఒక బేస్‌క్యాంప్ ఏర్పాటు చేయనున్నారు. వీటన్నిటికీ రూ.2 వేల కోట్లు అవుతుందని అంచనా వేస్తున్నారు.

16న ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటన - రూ.13,430 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన

శ్రీశైలం వైపు వాహన రాకపోకలు నిలిపివేత: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 16న శ్రీశైలం క్షేత్రానికి వస్తున్న సందర్భంగా భద్రతా కారణాల దృష్ట్యా శ్రీశైలం వైపు వెళ్లే రహదారులపై తాత్కాలిక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ సునీల్ షెరాన్ తెలిపారు. 16న ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీశైలం వైపు వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వైపు ప్రయాణించే భక్తులు, దోర్నాల మార్గం ద్వారా శ్రీశైలం చేరుకునే యాత్రికులు తమ పర్యటన ప్రణాళికలను తగిన విధంగా సవరించుకోవాలని సూచించారు. ప్రధాని పర్యటన అనంతరం సాధారణ వాహనాల రాకపోకలు పునరుద్ధరించనున్నట్లు చెప్పారు.

అందంగా కటింగ్, టేస్టీ టేస్టీ ఛాయ్

జూబ్లీహిల్స్ ప్రచారంలో మల్లారెడ్డి

టీ మీడియా ,అక్టోబర్ 15, హైదరాబాద్ : మాజీ మంత్రి మల్లారెడ్డి ఎక్కడికి వెళ్లిన ఆయనకంటూ ఎదో ఒక ప్రత్యేకత చాటుకునేలా చేస్తుంటారు. మంచి డైలాగ్స్ చెప్పడం, సరదాగా డ్యాన్స్? చేయడం, హుషారుగా మాట్లాడటం లాంటివి చేస్తుంటారు. అప్పట్లో తన కాలేజీలో ఓ యూట్యూబ్? ఛానల్?తో మాట్లాడుతూ పూలమ్మినా, పాలమ్మిన డైలాగ్? చెప్పారు. అది చాలా పాపులర్? అయ్యిన సంగతి తెలిసిందే.

మాట్లాడినా నవ్వులే, డ్యాన్స్ చేసినా నవ్వులే

సోషల్? మీడియాలో మల్లారెడ్డికంటూ ఒక ప్రత్యేకమైన ఫ్యాన్?బేస్? ఉంది. మల్లారెడ్డి యూనివర్సిటీని ప్రమోట్? చేయడానికి ఆయన చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వీడియో ఇటీవల సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్? అయ్యింది. తన మనుమరాలు శ్రియారెడ్డి సంగీత్? ఫంక్షన్?లో డీజే టిల్లు సినిమా పాటలకు మంచి స్టెప్పులేసి అదరగొట్టారు మల్లారెడ్డి. మల్లారెడ్డి తనశైలితో ఏది మాట్లాడిన అది సోషల్? మీడియాలో తెగ చక్కర్లు కొడుతూ ఉంటుంది. ఈడీ రైడ్స్? జరిగినప్పుడు విలేకరి అడిగిన ప్రశ్నకు లారీల్లో డబ్బులు తీసుకెళ్లారని చెప్పి అందరినీ నవ్వించారు. ప్రస్తుతం ఆయన జూబ్లీహిల్స్? బైఎలక్షన్? ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

మల్లారెడ్డి స్పెషల్ కటింగ్

ఎప్పుడు తనదైన శైలిలో అందరిని ఆకట్టుకునే మల్లారెడ్డి ఇప్పుడు హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల కోసం పార్టీ తరపున ప్రచారం చేసేందుకు రంగంలోకి దిగారు. ఎల్?బీనగర్? ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి రెహమత్? నగర్‌లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సందడి చేశారు. ప్రచారం కోసం వెళ్తూ ఓ సెలూన్ షాప్ వద్ద ఆగిన ఈ మాజీ మంత్రి కటింగ్ ఎలా చేయాలో చూడండి అంటూ రేజర్ తీసుకున్నారు. తనదైన స్టైల్లో కటింగ్ చేసి స్థానికులను ఆకట్టుకున్నారు. ఆ తరువాత పక్కనే ఉన్న టీ-స్టాల్‌కి వెళ్లి తనదైన స్టైల్లో గరమ్ గరమ్ ఛాయ్ తయారు చేసి అందరికీ పంచారు. బీఆర్?ఎస్? అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్‌కు ఓటేయాలని అభ్యర్థించారు. భారీ మెజారిటీతో మాగంటి సునీతను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు.

మాగంటి సునీతపై కేసు

మరోవైపు జూబ్లీహిల్స్ ఉపపోరులో ప్రధాన పార్టీల అభ్యర్థుల పేర్లు ఖరారు కావడంతో నేతలంతా ప్రచారపర్వంపై దృష్టిపెట్టారు. మంగళవారం నుంచే ప్రచార భేరీ మోగించారు. అయితే నిబంధనలు పాటించనందుకు కేసులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం యూసుఫ్‌గూడ డివిజన్ వెంటకగిరిలో నమాజ్ చేయడానికి వెళ్తున్న ముస్లింలను బీఆర్?ఎస్? పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత పలకరించారు. మసీదు వద్ద ఓటర్లను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించారన్న ఫిర్యాదుపై ఆమెపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ-1గా మాగంటి సునీత, %ూ%-2గా సునీత కూతురు మాగంటి అక్షరనాగపై కేసు నమోదు చేసిన పోలీసులు మరికొంత మందిని జాబితాలో చేర్చారు.జూబ్లీహిల్స్ పోరులో నామినేషన్ల దాఖలుకు ఈనెల 21వరకు అవకాశం ఉంది. ప్రధాన పార్టీల తరపున బీఆర్?ఎస్ నుంచి మాగంటి సునీత ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు.

శ్రీగంధం చెట్ల అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు

- 11 మొద్దులు, మూడు సెల్ఫోన్లు, రెండు బైక్లు, స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ కె శివరాంరెడ్డి

టీ మీడియా ,అక్టోబర్ 15, నల్లగొండ : తోటల్లో రైతులు పెంచుతున్న శ్రీగంధం చెట్లను నరికి దొంగతనానికి పాల్పడుతున్న ముగ్గురు అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేసి వారి నుండి చెట్ల కొట్టేందుకు వాడే పరికరాలు, మూడు సెల్ఫోన్లు, రెండు బైక్లు, 11 శ్రీగంధం మొద్దులను స్వాధీనం చేసుకుని రిమాండ్కు తరలించినట్లు నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి తెలిపారు. బుధవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రెండు నెలలుగా నల్లగొండ చుట్టుపక్కల ప్రాంతాల్లోని తోటల్లో %-% శ్రీగంధం చెట్టు కొట్టి షాగబోసిన చెట్లను తీసుకెళ్తు, షాగపోయని చెట్లను వదిలి వస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. అందులోభాగంగా బుధవారం ఉదయం నల్లగొండ- దేవరకొండ రహదారిపై కనగల్ సమీపంలో రెండు బైక్ల పై ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా వెళ్తు వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి వెనక్కి వెళ్తుండగా వారిని పట్టుకుని తనిఖీలు చేసినట్లు తెలిపారు.వారి వద్ద చెట్లు నరికే పరికాలను గుర్తించినట్లు తెలిపారు. వారిని ఆదుపులోకి తీసుకుని విచారణ చేయగా వారు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన దివానా, దద్ద సింగ్, మజాన్లుగా గుర్తించామన్నారు. వీరు వివిధ ప్రాంతాల్లో కుటుంబాలతో గుడారాలు ఏర్పాటు చేసుకుని సంచార జీవనం చేస్తూ రుద్రాక్షలు, పూసలు అమ్ముకుని జీవిస్తుండేవారన్నారు. గంధపు చెట్ల వ్యాపారం చేసే మహారాష్ట్రకు చెందిన అన్నాబహు లక్ష్మణ్ గైక్వాడ్ అనే వ్యక్తి వచ్చి మీరు ఇలా వ్యాపారం చేయడం వల్ల ధనవంతులు కాలేరని తనకు శ్రీగంధం చెట్ల మొద్దులు ఇస్తే తొందరగా ధనవంతులుగా మారుతారని ఆశపెట్టినట్లు తెలిపారు. దీంతో వీరు తెలంగాణ ప్రాంతంలోని వివిధ ప్రాంతాల్లో ఉదయం కుటుంబాలతో కలిసి రుద్రాక్షలు, పూసలు అమ్ముతూ శ్రీగంధం చెట్లకు రెక్కి నిర్వహించేవారని తెలిపారు. ఇలా తోటల్లో రైతులు సాగుచేస్తున్న శ్రీగంధం చెట్లను గుర్తించి రాత్రి వేళ్లలో వాటిని నరికి మొద్దులుగా మార్చి అన్నా బహుకు అప్పగించేవారని తెలిపారు.వీరు రెండు నెలలుగా కనగల్ మండలంలోని తెలకంటిగూడెం, తిమ్మన్నగూడెం, నార్కట్పల్లి, గుర్రంపోడ్, నల్గొండ రూరల్, చండూర్ మండలాల్లో ఆరు దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ఇప్పటివరకు వీరు 168 చెట్లు నరికి షాగ పోయని చెట్లను వదిలి, షాగ పోసిన చెట్లు 40 కేజీలను అప్పగించగా వారికి పదివేయిల చోప్పున ఐదుగురికి అప్పగించినట్లు తెలిపారు. చెట్లను స్మగ్లింగ్ చేసే వ్యక్తితోపాటు మరో ఇద్దరు పరారిలో ఉన్నారని తెలిపారు. ఈసమావేశంలో సీఐ ఆదిరెడ్డి, ఎస్ఐ లు సైదాబాబు, వెంకన్న, రాజీవ్ రెడ్డి, సిబ్బంది రమేష్, జానకిరాములు, తిరుమల్లేష్, శ్రీకాంత్రరాజు, బాలకోటి, శంకర్, శేఖర్, సురేష్ వెంకట్రెడ్డి ఉన్నారు.